# e-News letter



- పారిశుద్ధ్యంపై ఆకస్మిక తనిఖీలు
- ఇద్దరు అధికారులకు మెమోలు
- ఒక ఉద్యోగి సస్పెన్షన్‌కు ఆదేశాలు

హన్మకొండ నక్కలగుట్టలోని మున్సిపల్ కార్యాలయాన్ని తనిఖీ చేస్తున్న మేయర్

## వరంగల్ అభివృద్ధిపై మేయర్ ప్రత్యేక దృష్టి

మనతెలంగాణ/ వరంగల్ ప్రతినిధి: వరంగల్ మహానగర పాలక సంస్థ అభివృద్ధిపై మేయర్ నన్నపనేని నరేందర్ ప్రత్యేక దృష్టి సారించారు. పాలనను గాడిలో పడేసే ప్రయత్నం చేస్తున్నారు. నగరంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ హల్‌చల్ చేస్తున్నారు. అధికారులను పరుగులు పెట్టిస్తున్నారు. వరంగల్ నగరం స్మార్ట్‌సిటీ, అమృత్‌పథకంతోపాటు ప్రపంచ వారసత్వనగరంగా ఎంపిక కావడంతో వరంగల్‌ను సుందర నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమంలో నగర ప్రజలందరినీ భాగస్వాములను చేశారు. గ్రేటర్ వరంగల్ పరి ధిలోని ౫౮ డివిజన్‌లలో ప్రతి ఇంటిని భాగస్వా ములను చేశారు. గ్రేటర్ వరంగల్‌లో 12లక్షల మొక్కలను నాటాలని లక్ష్యంగా నిర్దేశించుకోగా ఇప్పటికే 10లక్షల మొక్కలను నాటించా రు. ఉద్యమ స్ఫూర్తి తో హరితహారం కార్యక్రమంలో విద్యార్థులు, ఉద్యోగులు, పోలీసులు, మహిళలు అన్ని వర్గాల ప్రజ లను భాగస్వాములను చేస్తూ నగరాన్ని ముందుకు నడిపించారు. మిగతా 4లో



## వరంగల్ అభివృద్ధిపై మేయర్ ప్రత్యేక దృష్టి

( మొదటి పేజీ తరువాయి )

### పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి

వరంగల్ నగరం స్మార్ట్ సిటీగా ఎంపిక కావడంతో నగరాన్ని క్లీన్ అండ్ గ్రీన్ సిటీగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలను సిద్ధం చేశారు. గత రెండు రోజులుగా నగరంలో ఉదయం 5గంటల నుంచే పారిశుద్ధ్య పనులను ఆకస్మికంగా తనిఖీలు చేస్తున్నారు. నగరంలోని అన్ని ప్రాంతాలలో పర్యటిస్తూ క్లీన్‌సిటీగా ఉండేందుకు అధికారులను, సిబ్బందిని అప్రమత్తం చేస్తూ అందుకు కావలసిన చర్యలను తీసుకుంటున్నారు. శుక్రవారం హన్మకొండలోని నక్కల గుట్ట మున్సిపల్ కార్యాలయంతోపాటు, కాజీపేట మున్సిపల్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. హన్మకొండ బస్టాండ్ సెంటర్‌లో ఉన్న కబేళా సెంటర్‌ను తనిఖీ చేసి అక్కడి పరిసరాలన్నీ పరిశుభ్రంగా లేకపోవడంపై శానిటరీ ఇన్‌స్పెక్టర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ సుధాకర్‌కు మెమో జారీ చేయాలని మున్సిపల్ హెల్త్ ఆఫీసర్(ఎంహెచ్‌ఓ)ను ఫోన్‌లో ఆదేశించారు. కబేళాలలో సరియైన వెలుతురు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని డిఇఇ లక్ష్మారెడ్డిని ఆదేశించారు. కబేళా చుట్టూ ఉన్న అనధికార నిర్మాణాలను గుర్తించి వెంటనే తనకు నివేదికను అందజేయాలని ఫోన్‌లో సిటీప్లానర్‌ను ఆదేశించారు. అలాగే గ్రేటర్ వరంగల్ పరిధిలో కొత్త డంపింగ్ యార్డుల స్థలాల గుర్తింపు, సేకరణకై గీసుగొండ, వరంగల్, ధర్మసాగర్, హసన్‌పర్తి తహసీల్దార్‌లతో స్వయంగా వెళ్లి చర్చించాలని ఎసిపి శైలజను ఆ దేశించారు. ఎంజిఎం సమీపంలోని నేత్రవైద్యశాల సమీపంలోని వాటర్ ట్యాంక్‌ను మేయర్ పరిశీలించారు. వాటర్ ట్యాంక్ దగ్గర ఉండాల్సిన ఇద్దరు లైన్‌మెన్‌లు నాగరాజు, రవి విధి నిర్వహణలో లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ వారికి నోటీసులు జారీ చేయాలని అధికారులను మేయర్ ఆదేశించారు.

### నగర అభివృద్ధికి ప్రజలు సహకరించాలి

వరంగల్ స్మార్ట్‌సిటీగా, ప్రపంచవారసత్వ నగరంగా, హృదయ్, అమృత్ పథకం కింద ఎంపికైన నగరాన్ని క్లీన్ అండ్ గ్రీన్ సిటీగా తీర్చిదిద్దేందుకు నగర ప్రజలు సహకరించాలని మేయర్ విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ సిబ్బంది అంకిత భావంతో పనిచేయాలన్నారు. పారిశుద్ధ్యంలో సిబ్బంది, అధికారులు అలసత్వం వహిస్తే సహించేదిలేదని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. విధులపట్ల నిర్లక్ష్యం చేసే సిబ్బందికి వెంటనే షోకాజు నోటీసులు అందజేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. అన్ని శాఖల ఉన్నతాధికారులు నిరంతర పర్యవేక్షణ చేయాలన్నారు.

# డిగ్రీ విద్యార్థులకు హెరిటేజ్ శిక్షణ తరగతులు



మాట్లాడుతున్న కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్

న్యూశాయంపేట : ఇంటాక్ భారత జాతీయ కళా సాంస్కృతిక వారసత్వ పరిరక్షణలో భాగంగా నగరంలోని 12 డిగ్రీ కళాశాలలకు చెందిన 150 డిగ్రీ విద్యార్థులకు వారసత్వ వలంటీర్ శిక్షణ తరగతులు ఏర్పాటుచేశారు. వారసత్వ విద్యా సమాచార విభాగం ఆధ్వర్యంలో హన్మకొండలోని న్యూసైన్స్ పీజీ కళాశాలలో గురువారం ఈ శిక్షణ తరగతులు జరగగా గ్రేటర్ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ ముఖ్య అతిథిగా మాట్లాడారు. వారసత్వ సంపదను కాపాడాల్సిన బాధ్యత యువత చేతిలో ఉందన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రజలు మాట్లాడే భాష తెలుగు అయినా ఆయా ప్రాంతాల ప్రజల సంస్కృతి అలవాట్లు వేరని తెలిపారు. అందుకే ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడాలని బలంగా కోరుకున్నారన్నారు. కార్యక్రమంలో ఢిల్లీ నుంచి వచ్చిన శివా రావత్, తెలంగాణ ఇంటాక్ కోకన్వీనర్ అనురాధారెడ్డి, వరంగల్ కన్వీనర్ పాండురంగారావు, విద్యా సమాచార కోఆర్డినేటర్ జె.శ్రీధర్‌రావు, అమరజ్యోతి, రాజేందర్‌రెడ్డి, విద్యానాథ్ పాల్గొన్నారు.

సాక్షి
Fri, 02 September 2016
epaper.sakshi.com/c/12919920

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత



మొక్క నాటుతున్న దృశ్యం

పోచమ్మమైదాన్ : మొక్కలు పెంచాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ అన్నారు. మొక్కల పెంపకం ద్వారా పర్యావరణ సమతౌల్యం దెబ్బతినకుండా ఉంటుందన్నారు. నగరంలో ములుగు రోడ్‌లోని లాల్ బహదూర్ కళాశాలలో నిర్వహించిన హరిత హారం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటారు. కార్పొరేటర్ వద్దిరాజు గణేష్, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ సత్యపరమేశ్వర్, హరితహారం కన్వీనర్ మధుకర్‌రావు, రమణారెడ్డి, రాజేందర్‌రెడ్డి, ప్రభాకర్, బండి రజినీకుమార్, సదానందం, నళిని, గోపాల్‌రెడ్డి, రవీందర్ పాల్గొన్నారు.

సాక్షి
Fri, 02 September 2016
epaper.sakshi.com/c/12919887

# పరిశుభ్రతే ధ్యేయంగా పనిచేయాలి



హన్మకొండ జంతువధశాల అపరిశుభ్రంగా ఉండటంతో శానిటరీ ఇన్‌స్పెక్టర్ సుధాకర్‌పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న మేయర్ నరేందర్

**కార్పొరేషన్ :** గ్రేటర్ కార్పొరేషన్ ప్రజారోగ్య విభాగం అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు, హార్టికల్చర్ విభాగం సిబ్బంది, నిర్లక్ష్యాన్ని వీడి బాధ్యతాయుతంగా పని చేయాలని మేయర్ నన్నపునేని నరేందర్ ఆదేశించారు. శుక్రవారం హన్మకొండలోని కమేలా, నక్కలగుట్ట వాటర్‌ట్యాంక్, వరంగల్ కంటి ఆస్పత్రి వద్ద ఉన్న వాటర్‌ట్యాంకులను మేయర్,డిప్యూటీ మేయర్లు ఆకస్మికంగా తనిఖీ చేశారు. వరంగల్ కంటి వైద్యశాల సమీపంలోని వాటర్ ట్యాంకులో లైన్‌మెన్‌లు లేకపోవడం, వాటర్ ట్యాంకు చుట్టూ పరిసరాలు అపరిశుభ్రంగా ఉండటం, హరిత హారం మొక్కలు ఎండిపోవడాన్ని చూసిన మేయర్ సిబ్బందిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. లైన్‌మెన్‌లు నాగరాజు, రవిలకు వెంటనే మెమోలు జారీ చేయాలని ఆదేశించారు. నక్కలగుట్ట వాటర్ ట్యాంకు వద్ద వాచ్‌మెన్ లేకపోవడంతో విధుల్లో నుంచి తప్పించాలని ఆదేశించారు. హన్మకొండ బస్టాండ్ వద్దనున్న జంతువధశాల అపరిశుభ్రంగా ఉండటంపై మేయర్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ సుధాకర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. కమేలాలో సరైన వెలుతురు ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని డీఈ లక్ష్మారెడ్డిని ఆదేశించారు. జంతు వధశాలలో, జంతువధశాల పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రత వాతావరణం ఉండేలా చర్యలు తీసుకోవాలని శానిటరీ సూపర్‌వైజర్ సురేందర్‌ను ఆదేశించారు. జంతు వధశాల చుట్టూ ఉన్న అక్రమ నిర్మాణాలను గుర్తించి వెంటనే నివేదిక ఇవ్వాలని సిటీ ప్లానర్ ఆర్వీనాయక్‌ను ఫోన్‌లో ఆదేశించారు. కొత్త డంపింగ్ యార్డ్ స్థలాల గుర్తింపు, సేకరణపై సంబంధిత తహసీల్దార్‌తో స్వయంగా వెళ్లి చర్చించాలని ఏసీపీ శైలజకు సూచించారు.

ఆంధ్రజ్యోతి Sat, 03 September 2016
epaper.andhrajyothy.com/c/12943832

# తాగునీటి సరఫరాపై నిర్లక్ష్యమొద్దు

**● మేయర్ నరేందర్ ● రెండో రోజు తనిఖీలు**



నక్కలగుట్ట వాటర్‌ట్యాంకులో లైన్‌మెన్‌తో మాట్లాడుతున్న మేయర్ నరేందర్

**కార్పొరేషన్, న్యూస్‌టుడే:** అధికారులు కదలడం లేదంటూ 'ఈనాడు' కథనాలకు గురువారం మేయర్ నరేందర్ స్పందించిన విషయం తెలిసిందే. శుక్రవారం కూడా ఆయన ఆకస్మిక తనిఖీలు చేశారు. అధికారులకు, సిబ్బందికి హెచ్చరికలు జారీ చేశారు. శుక్రవారం ఉదయం వరంగల్, హన్మకొండ ప్రాంతాల్లో తాగునీటి సరఫరా తీరును మేయర్ పరిశీలించారు. వాటర్ ట్యాంకుల పరిసరాలు అపరిశుభ్రంగా ఉండటంపై మండిపడ్డారు. ఇందుకు బాధ్యులపై వారికి తాఖీదులు జారీ చేయాలని ఆదేశించారు. మహా నగర ప్రజలకు రోజు విడిచి రోజు తాగునీరు అందించాలి. నల్లా నీరు సరఫరాను కాలనీల వారీగా పరిశీలన చేయాలి. నిర్లక్ష్యంగా వ్యవహరించొద్దని హెచ్చరించారు. తొలుత వరంగల్ ఎంజీఎం కూడలిలోని కంటి ఆసుపత్రి పరిసర రిజర్వాయర్‌కు వెళ్లారు. ఇద్దరు లైన్‌మెన్లు నాగరాజు, రవి విధులకు రాలేదు. వారికి మెమోలు జారీ చేయాలని ఇంజినీర్లను ఆదేశించారు. వాటర్ ట్యాంకు ఆవరణలో పిచ్చిగా పెరిగిన మొక్కలను కేయూ నర్సరీకి తరలించాలని సూచించారు. తర్వాత హన్మకొండ నక్కలగుట్ట వాటర్ ట్యాంక్ వద్ద తనిఖీ నిర్వహించారు. పరిసరాలన్నీ అపరిశుభ్రంగా ఉన్నాయి. నైట్‌వాచ్‌మెన్ విధుల్లో లేరు. అతన్ని తొలగించాలని ఆదేశించారు. మేయర్ తనిఖీల విషయం తెలియడంతో సీఈ సంతోష్‌బాబు వెంటనే వచ్చారు. తాగునీరు సరఫరా పైప్‌లైన్లను పరిశీలించారు. కాలనీల వారీగా వివరాలు అడిగి తెలుసుకున్నారు.

**జంతువధశాలలో..:** జంతువధశాల నిర్వహణ అధ్వానంగా ఉందని రెండు రోజుల క్రితం 'ఈనాడు'లో వచ్చిన కథనానికి మేయర్ స్పందించారు. శుక్రవారం ఉదయం బాలసముద్రం జంతువధశాలను డిప్యూటీ మేయర్ ఖాజా సిరాజుద్దీన్‌తో కలిసి తనిఖీ చేశారు. అక్కడి పరిసరాలు అపరిశుభ్రంగా ఉండటంతో శానిటరీ ఇన్‌స్పెక్టర్ సుధాకర్‌కు మెమో జారీ చేయాలని ఇన్‌ఛార్జి ఆరోగ్యాధికారి సంధ్యను ఆదేశించారు. జంతువధశాలలో వసూలైన రుసుము ఎక్కడ జమ చేస్తున్నారు? రోజువారీగా వివరాలివ్వాలని మేయర్ అడిగారు. సిబ్బంది సరైన సమాధానం చెప్పలేదు. తక్షణం టెండర్లు పిలవాలని అధికారులకు సూచించారు. జంతువధశాల స్థలంలో వెలిసిన నిర్మాణాలను తొలగించాలని టౌన్‌ప్లానింగ్ అధికారులకు సూచించారు.

# ఉద్యోగ, కార్మికుల హాజరుకు కొత్త విధానం

**కార్పొరేషన్,న్యూస్‌టుడే:** మహా నగరపాలక సంస్థ ఉద్యోగ, కార్మికుల రోజువారీ అటెండెన్సు(హాజరు)కు కొత్త విధానం అమలు చేయాలని కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ భావిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలోని సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాల్లో అమలవుతున్న బయోమెట్రిక్ విధానాన్ని గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ ఉద్యోగ, కార్మికులకు అమలు చేసేందుకు రంగం సిద్ధమైంది. ఇందుకు సంబంధించిన వివరాలపై శుక్రవారం బల్దియా కార్యాలయంలో ఢిల్లీకి చెందిన ఎస్‌సీ సంస్థ ప్రతినిధులతో కమిషనర్ సమావేశమయ్యారు. ప్రస్తుతం అమలవుతున్న బయోమెట్రిక్ విధానంలో అనేక లోపాలున్నాయి. ఉద్యోగ, కార్మికులకు కేవలం వేలి ముద్రలు తీసుకొని సీరియల్ నెంబర్లు ఇస్తున్నారు. వీటికి అదనంగా ఆధార్‌కార్డులను అనుసంధానం చేయాలని నిపుణులు సూచించారు. ఇలా చేయడం వల్ల తప్పుడు అటెండెన్సులు తగ్గుతాయి. ఒకరికి బదులు ఇంకొకరు వేలి ముద్రలు వేసే అవకాశాలుండవని తెలిపారు. ఈ విధానం ద్వారా ఉద్యోగ, కార్మికుల హాజరు పారదర్శకంగా ఉంటుందని వివరించారు. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు తయారు చేయాలని ఎస్‌సీ సంస్థ నిపుణులను కమిషనర్ కోరారు. దీనిపై మరోమారు సమావేశం కావాలని నిర్ణయం తీసుకున్నారు. అనంతరం హన్మకొండ ప్రాంతం రాజాజీనగర్ కాలనీ రహదారి విస్తరణపై హియరింగ్ జరిగింది.



సమావేశంలో మాట్లాడుతున్న మేయర్ నన్నపునేని నరేందర్

# విధులను నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు: మేయర్

కాజీపేట, సెప్టెంబర్2: విధులను సక్రమంగా నిర్వర్తించకుండా నిర్లక్ష్యం చేసే కార్పొరేషన్ అధికారులపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని నగర మేయర్ నన్నపునేని నరేందర్ హెచ్చరించారు. కాజీపేట పట్టణం పరిధిలోని 33, 34, 35, 36, 51, 52, 53 డివిజన్లలోని పలు సమస్యలపై వరంగల్ మహానగర పాలక సంస్థ సర్కిల్ 2 కార్యాలయంలో శుక్రవారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. సమావేశానికి డిప్యూటీ కమిషనర్ ఇంద్రసేనా రెడ్డి అధ్యక్షత వహించగా మేయర్ నరేందర్ పాల్గొన్నారు. తొలుత ఆయా డివిజన్లలో నెలకొన్న పారిశుద్ధ్యం, మంచినీటి, కోతులు, కుక్కలు, పందుల బెడద తదితర అంశాలపై సంబంధిత అధికారుల నుంచి ఆరా తీశారు. ఈ సందర్భంగా విధులు సక్రమంగా నిర్వహించని పలువురు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ నగరంలో పారిశుద్ధ్య సమస్యలు విపరీతంగా పెరిగి పోయాయన్నారు. ఆయా డివిజన్లలోని సమస్యల పరిష్కారంపై స్థానిక కార్పొరేటర్లకు, సంబంధిత అధికారులకు సమన్వయం ఉండాలన్నారు. కుక్కలు, కోతులను తరలించేందుకు కార్పొరేషన్ సంస్థ త్వరలో ప్రణాళికలు చేపట్టబోతోందన్నారు. ప్రతీఒక్కరు ప్రజలకు జవాబుదారీగా పనులను చేయాలని, అధికారులకు, సిబ్బందికి సమస్యలుంటే తమ దృష్టికి తీసుకరావాలని ఆయన సూచించారు. అంతకు ముందు మేయర్‌కు పలు కాలనీలవాసులు తమ సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో నగర డిప్యూటీ మేయర్ ఖాజాసిరాజుద్దీన్, కార్పొరేటర్లు రాజుయాదవ్, జోరిక రమేశ్, బస్కె శ్రీలేఖ, మిడిదొడ్డి స్వప్న, జక్కుల రమ, లింగం మౌనికారెడ్డి తదితరులతో పాటు ఎంహెచ్‌వో సాధనాల సంధ్య, టౌన్ ఏసీపీ శైలజ, లక్ష్మణ్‌నాయక్, మనోహర్, సంబంధిత అధికారులు, డివిజన్‌ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ వరంగల్
Sat, 03 September 2016
epaper.namasthetelangaana.com/c/12944285

# నిర్లక్ష్యం చేస్తే శాఖాపరమైన చర్యలు

## సమీక్షలో మేయర్ నన్నపనేని నరేందర్

**కాజీపేట టౌన్, న్యూస్‌టుడే:** ప్రజా సమస్యలను పట్టించుకుని జవాబుదారీగా నిలువాలని పెడచెవిన పెట్టి నిర్లక్ష్యం చేస్తే శాఖాపరమైన చర్యలు తీసుకోవ డానికి వెనుకాడేది లేదని నగర మేయర్ నన్నపనేని నరేందర్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కాజీపేట సర్కిల్-2 కార్యాలయంలో శుక్రవారం 33,34,35,51,52,53 డివిజన్లకు సంబంధించిన సమస్యలు, పాలన తీరుపై స్థానిక కార్పొరేటర్లు, అధికారులతో మేయర్ నరేందర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. సర్కిల్ కార్యాలయం డిప్యూటీ కమిషనర్ ఇంద్రసేనారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో మేయరు నరేందర్ మాట్లాడుతూ డివిజన్ల వారీగా సమస్యలు సమాచారం దగ్గర పెట్టుకోవాలని మరో పది రోజుల్లో తనకు పూర్తి సమాచారం అందించాలని అధికారులను ఆదేశించారు. కార్పొరేటర్లు తమ డివిజన్ల సమస్యలను మేయరుకు ఏకరువు పెట్టారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయరు సిరాజుద్దీన్, స్థానిక 33,35,51,52,53వ డివిజన్ కార్పొరేటర్లు తొట్ల రాజుయాదవ్, బస్కే శ్రీలేఖ, మిడిదొడ్డి స్వప్న, జక్కుల రమాదేవి, లింగం మౌనికరెడ్డి, నగర పాలక సంస్థ అధికారులు శైలజ, సంధ్య, స్వామినాయక్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నగర మేయర్ నరేందర్

# బయో మరుగుదొడ్ల నిర్మాణం వేగవంతం చేయాలి

వరంగల్ అర్బన్ : గ్రేటర్ వరంగల్‌లోని 27, 30వ డివిజన్లలో బయో మరుగుదొడ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ సూచించారు. వరంగల్ బల్దియా కార్యాలయంలో లోక్‌సత్తా ఉద్యమ సంస్థ(ఎన్‌జీవో), అస్కీ బాధ్యులతో పాటు డీఈలు, ఏఈలతో కమిషనర్ గురువారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా డివిజన్లలోని పెద్దమ్మగడ్డ, పోతన నగర్ ప్రాంతాల్లోని పలువురు తమ ఇళ్లలో స్థలం లేక వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవడం లేదని తెలిపారు. ఈ మేరకు వారి కోసం లోక్‌సత్తా ఉద్యమ సంస్థ, బల్దియా సహకారంతో బయో టాయిలెట్లు నిర్మించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం నుంచి నిధులు విడుదలయ్యాక లోక్‌సత్తా బాధ్యులకు అందజేస్తామని తెలిపారు. ఈ మేరకు వెంటనే పనులు ప్రారంభించేలా చూడాలని అధికారులకు సూచించా రు. సమావేశంలో డీఈ సుబ్రమణ్యం, అస్కీ ప్రతినిధులు రాజమోహన్‌రెడ్డి, లోక్‌సత్తా సలహాదారుడు కోదండ రామారావు, కన్వీనర్ జగన్మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

సాక్షి
Fri, 02 September 2016
epaper.sakshi.com/c/12919846

# విధులను సక్రమంగా నిర్వర్తించకుంటే కఠిన చర్యలు

- విలీన గ్రామాల అభివృద్ధికి కృషి
- ప్రజలకు జవాబుదారీగా పనులు చేయాలి
- సమీక్ష సమావేశంలో మేయర్ నన్నపనేని నరేందర్

**మన తెలంగాణ/కాజీపేట:** విధులను సక్రమంగా నిర్వర్తించకుంటే కఠిన చర్యలు తప్పవని నగర మేయర్ నన్నపనేని నరేందర్ అన్నారు. కార్పొరేషన్ అధికారులు డివిజన్‌లలో విధులను సక్రమంగా నిర్వర్తించకుంటే శాఖ పరమైన చర్యలు తప్పవని మేయర్ మున్సిపల్ అధికారులను హెచ్చరించారు. కాజీపేట పట్టణ పరిధిలోని 32,33,34,35,36,51,52,53,57 డివిజన్ పలు సమస్యలపై వరంగల్ నగర పాలక సంస్థ సర్కిల్ -2 కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్ ఇంద్ర సేనారెడ్డి అధ్యక్షతన శుక్రవారం వింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మేయర్ మాట్లాడుతూ అయా డివిజ న్‌లలోని పారిశుద్ధ్యం, తాగునీరు, వైద్య శిబిరాలు, వీధికుక్కలు, పందులు, కోతులు తదితర సమస్యలపై సంబంధిత అధికారులతో ఆరా తీశారు. అనంతరం అయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ కలలు కన్న బంగారు తెలంగాణ నిర్మాణంకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. నగరంలో పారిశుద్ధ్య సమస్య విపరీతంగా పెరిగిపోయిందని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అయా డివిజన్‌ల సమస్యల పరిష్కారం కోసం కార్పొరేటర్లు సంబంధిత అధికారులతో సమన్వయం కలిగి ఉండాలన్నారు. నగరంలోని చెత్తను తీసివేసేందుకు నాలుగు దిక్కులా డంపింగ్‌యార్డ్‌లను ఏర్పాటు చేయనున్నట్లు అయన తెలిపారు. పట్టణ విలీన గ్రామాలలో పందులు విపరీతంగా పెరిగాయని వాటితో ప్రజలకు ప్రాణాంతక వ్యాధులు వచ్చే అవకాశాలు ఉన్నందున పందుల పెంపకంను అరికట్టేందుకు పందుల పెంపకం దారులకు ఇంటికో కాంట్రాక్టు ఉద్యోగంను కార్పొరేషన్‌లో కల్పిస్తామని అన్నారు. నగరం నుంచి కుక్కలు, కోతులను తరలించేందుకు కార్పొరేషన్‌లో త్వరలో ప్రణాళికలు చేయనున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ ప్రజలకు జవాబుదారీగా పనులను చేయాలని సూచించారు. అంతకు ముందు కాజీపేటలోని హిందూ స్మశాన వాటిక వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు కొండ్ర శంకర్ అధ్వర్యంలో దహన సంస్కారాల దబ్బుల కట్టడి కొరకు మేయర్‌కు వినతి పత్రం ఇచ్చారు. మేయర్ స్పందిస్తూ స్మశాన వాటికను సందర్శించి సమస్యను పరిష్కరిం చేందుకు స్థానిక ఎమ్మెల్యే, కార్పొరేటర్లతో కలిసి కమిటీ వేసి సమస్యపై చర్య తీసుకుంటానని హామీ ఇచ్చారు. మేయర్‌ను కలిసిన వారిలో పాక ఓంప్రకాశ్, బర్ల వెంకటేశ్వర్లు, దిడ్డి మోహన్, జంగం బాబురావు, అయోధ్య, సుధాకర్, ప్రసాద్, ఎం.రత్నంలు ఉన్నారు. ఈ సమీక్ష సమావేశంలో డిప్యూటీ మేయర్ ఖాజా సిరాజుద్దీన్, కార్పొరేటర్లు తోట్ల రాజు, జోరిక రమేష్, బస్కే శ్రీలేఖ, మిదిదొడ్డి స్వప్న, జక్కుల రమా, లింగం మౌనిక రెడ్డి, మున్సిపల్ అధికారులు ఎంహెచ్ఓ సాధనాల సంధ్య, టౌన్ ప్లానింగ్ ఏసిపి శైలజ, మనోహర్, లక్ష్మణ్‌నాయక్ తదితర అధికారులు డివిజన్‌లలోని ప్రజలు పాల్గొన్నారు.



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న మేయర్ నన్నపనేని నరేందర్

Sat, 03 September 2016
epaper.manatelangana.news/c/12944711

# ప్రభుత్వ కార్యక్రమాలను అందరూ ఉపయోగించుకోవాలి

- మేయర్ నన్నపనేని నరేందర్

కరీంనగర్, సెప్టెంబర్2(కెవిఎన్) : ప్రభుత్వ అమలు చేసే కార్యక్రమాలను అందరూ ఉపయోగించుకొని ఆరోగ్య వంత మైన జీవితాన్ని పొందాలని గ్రేటర్ మేయర్ నన్నపనేని నరేందర్ అన్నారు. శుక్రవారం 19వ డివిజన్ శివనగర్ లోని మైసయ్య నగర్‌లో ఆరోగ్యం మహా భాగ్యం పరిసరాలు పరి శుభ్రత కార్యక్రమంపై అవగాహన సదస్సును నిర్వహించారు. ముఖ్య అతిధిగాహాజరైన మేయర్ మాట్లాడుతూ ఎవరైన ఎలాంటి జ్వరంతోని బాధపడుతున్నారో సమీప ఆరోగ్య కేంద్రంకు వెళ్లి వ్యాధి నిర్ధారణ కొరకు రక్త పరీక్షలు చేయించు కోవాలని ఆయన సూచించారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధు లు ప్రబలే అవకాశం ఉన్నందున పరిసరాలు పరిశుభ్రత పాటిం చాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని ఆయన అన్నారు. ఈ సీజన్‌లో ప్రధానంగా డెంగ్యూ, మలేరియా వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించాలని ఆయన అన్నారు. డెంగ్యూ నిర్మూలనకు ప్రజల సహకారం అవసరమని మలేరియా, డెంగ్యూ వ్యాధిని అరికట్టడం ప్రతి పౌరుని విధి అని కుటుంబంలోని ప్రతి ఒక్కరు వ్యాధి నిర్మూల నకు సహకరించి ఆరోగ్యకరమైన నగరంగా తీర్చి దిద్దుకుందా మని ఆయన అన్నారు. ఎంహెచ్ఓ సాధనాల సంధ్య మాట్లాడు తూ ప్రజలు తమ ఇంటిపరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకో వడం ద్వారా ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడుపవచ్చని ఆమె అన్నారు. అనంతరం వ్యాధుల బారిన పడకుండా ఉండేందుక ు పాటించాల్సిన జాగ్రత్త చర్యల గురించి ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్‌పెక్టర్లు అనిల్ ఉపేందర్, హెల్త్ ఇన్స్‌పెక్టర్ రవి, టీఆర్ఎస్ నాయకులు సత్యం, అగదాల సతీష్, దాసు తదితరులు పాల్గొన్నారు.



గ్రేటర్ మేయర్ నన్నపనేని నరేందర్

Sat, 03 September 2016
epaper.prabhanews.com/c/12945004